# దైవిక రాజును కలిగిన మానవ ప్రమేయమైన దేవుని రాజ్యము
## (The Man Dimension of God's Kingdom With a Divine King)
## ఉపోద్ఘాతము

మానవులంతా తనకు కుమారులుగా ఉండటానికే దేవుడు వారిని సృష్టించటం వాస్తవమైతే, దేవుని రాజ్యాన్ని పాలించే దైవిక రాజుగా, యేసు ఈ "అంత్యదినాల్లో" ఏం సాధించాలి? క్రొత్త నిబంధనలో వ్రాయబడినట్టుగా ఆయన సాధింపగోరినదేదో అదే సంభవించినది. దేవుని రాజ్యము అనే పేరుతో పిలువబడే ఈ పాఠ్యక్రమం ఐదవ భాగంలో మనం చదువుకోబోయే అంశమిదే.

దేవుని ఉద్దేశాల్ని అమలు జరపటానికి ఆయన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తు మానవుల్ని దేవునితో సమాధానపరచాలి (2 కొరింథీ. 5:17-19). యేసు యొక్క సమాధాన పరిచర్యలో నాలుగు ముఖ్య భాగాలున్నాయి. లోకానికి సువార్త ప్రకటించటం, లోక పరిధి నుండి పిలువబడిన వారిని క్రీస్తునందు "కూర్చుండబెట్టడం," సంఘాన్ని పరిశుద్ధపరచటం, విశ్వాసుల కోసం యేసు తిరిగి రావటం అనేవి ఆ నాలుగు ముఖ్య భాగాలు. శరీరధారి కావటం, మంచిచెడ్డల తెలివి కలిగియుండి శరీరంలో జీవించి, చెడును ఎన్నుకొనకపోవటం, సిలువపై మరణించటం అను మూడు విధాలుగా యేసు తన పాత్రను నెరవేర్చాడు (ఫిలిప్పీ. 2:5-11; 2 కొరింథీ. 5:21; 1 పేతురు 2:24).

ఈ అంత్య దినములలో మన రాజు అమలు జరిపే తన రాజ్య నిర్వహణలో సువార్త ప్రకటన యిమిడి వుంది (మత్తయి. 28:19). సువార్త ప్రకటన లేని పక్షంలో యేసు సమాధాన పరిచర్య ప్రకటన చేయబడదు. నశించిన వారికి మంచి వర్తమానాన్ని అనుగ్రహించటమే సువార్త ప్రకటన. యేసు రక్తానికి ఆపాదింపబడ్డ శక్తి, విలువలే మంచి వార్త. ఎందుకంటే, మన కోసం మనం చేయలేని దాన్ని యేసు రక్తం చేయగలుగు తుంది. సృష్టికర్తయైన మన దేవునికి మనల్ని అది అంగీకారయోగ్యులుగా చేస్తుంది. దేవునిచే అంగీకరింప బడటం మన వ్యక్తిగత అభిరుచులైన శాశ్వత మహిమ, భద్రతల వంటి ఇతర సంగతులకు మనలను నడిపిస్తుందని మనం గ్రహించకపోతే సువార్త మంచి వార్తగా అగుపించదు. 1 కొరింథీ. 2:7

దేవుని నిత్య రాజ్యంలో కుమారుల అంతస్తును సాధించటం దానిని నమ్మేవారి కందరికీ చాల ఆసక్తి దాయకంగా వుంటుంది. ఇప్పుడు సంతృప్తిని పొందగలమనే నిరీక్షణ లేని మన అవసరత లెన్నింటినో సంతృప్తి పరచుకొందుమనే నిరీక్షణను ఈ పాత్ర మనకిస్తుంది. దేవుని కుమారులుగా దత్తత చేయబడటం అనేది దేవుని రాజ్యం, నిత్య జీవం అనే మన స్వాస్థ్యానికి ద్వారం తెరుస్తుంది (గలతీ. 4:7). మనం పునఃస్సాంఘీ కీకరణం చెందటం అనగా పరిశుద్ధపరచబడటం అవసర మని ఇదంతా మనకు సూచిస్తుంది. ఎందుకంటే, లోకంలో మనం కలిగి యుండిన పాత్ర, అంతస్తులు,దేవుని కుమారుల పాత్ర అంతస్తులకు భిన్నం (రోమా. 6:21; ఎఫెసీ. 4:20). సాతాను వల్ల రూపొందించబడ్డ సంస్కృతిని మనం విసర్జించి. దేవుని సారూప్యంలోకి తిరిగి మార్పు చెందాలి అదే జీవం. సాతాను స్పష్టంగా చూపబడాలనీ, పాపమరణాలు సరిగా నిర్వచింప బడాలనీ సువార్త ఆదేశిస్తుంది.

లోకంలో జీవించుచున్నవారికి సువార్తికుడు దేవుని క్రొత్త నిబంధనను అనుగ్ర హిస్తాడు (హెబ్రీ. 8:10-12). యేసు జరిగించే సమాధాన పరిచర్యలో మరో భాగాన్ని చర్చించటం ప్రారంభించాము. విశ్వాసులు క్రీస్తునందు కూర్చోవటం ఈ రెండో భాగం (ఎఫెసీ. 2:7; రోమా. 4:25). సాతాను లోకంలో ఉన్న పాపులు తమ ప్రాచీన స్వభావాన్ని యేసుతో పాటు సిలువ వేయగలుగునట్లు యేసు ఒక పాపిగా మరణించాడు (రోమా. 6:6; 1 కొరింథీ. 6:11).

మానవులపై సాతాను ప్రాబల్యం ఉండినందున పైన చెప్పిన సంగతులన్నీ అవసర మయ్యాయి. ఆదాము, హవ్వలు మంచిచెడ్డల తెలివి పొందటానికి సాతానే కారకుడు (ఆది. 3:22). ఆదాము అనే ఒక్క మనుష్యుని వల్ల మానవులంతా వచ్చారు కాబట్టి, అంతా ఈ జ్ఞానం కలిగి వున్నారు (అపొ. కార్య. 17:26; 1 కొరింథీ. 15:45-49).దేవుడొక్కడు మాత్రమే మంచివాడు మరియు ఆయన కీడు విషయమై శోధింపబడనేరడు (మార్కు 10:18; యాకోబు 1:13). దేవుడు సత్యవంతుడు (రోమా. 3:4). సాతానులో సత్యం శూన్యం అందుకే వాడు దుష్టుడు. మంచిచెడ్డల తెలివి కలిగియున్న మానవులు దుష్టుడైన సాతానుతో విలీనం చెందారు (యోహాను 8:42-47).

అభిమానుల లక్షణాల్ని, సమాజ లక్షణాల్ని ఒకడు విలీనీకరణం చేసుకోవటం, అలాగే సమాజంలోని సాంస్కృతిక ప్రమాణాల్ని అంగీకరించటం అనేది ఒక పురుషుడు లేదా స్త్రీ తన యొక్క సంస్కృతికి అంటగట్టబడు విధానమైనందున, లోకము అను పరిధిలో సాతాను ఒక సమాజాన్ని ఎట్లు కలిగివుండగలడో మనం అర్థం చేసుకోగలం. అయితే, దేవుని కుమారులుగా ఉండుటకు సృష్టింపబడిన మానవులే సాతాను సమాజమై పోయారు. సాతాను మోసంతోనే లోకాన్ని పాలిస్తున్నాడు (యోహాను 12:31; 2 కొరింథీ. 4:4-6). వారిలో ప్రతివానిని తిరిగి సంపాదించుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు (1 తిమోతి. 4:2; 2 పేతురు 3:9). సాంస్కృతిక విఘాతం చెందిన ఈ జనుల నిమిత్తం యేసు రాజుగా ఉండి ఇప్పుడు సాతానుతో యుద్ధం చేస్తున్నాడు.

లోక సంస్కృతి యొక్క ప్రమాణాలు దేవుని జీవ నియమానికి అనుగుణంగా లేవు. కాబట్టి దేవుని వాక్యంలో లోక సమస్య, పాపం అని గుర్తింపబడింది. ఆజ్ఞాతిక్రమమే పాపం మరణం దాని ఫలితం (1 యోహాను 3:4; రోమా. 6:23). భౌతికమైనదే కావచ్చు లేదా ఆత్మసంబంధమైనదే కావచ్చు, జీవము అనే దానికి వ్యతిరేకమైనది మరణం. లోక సమాజంలో ప్రజలు ఒకరితో ఒకరు వ్యవహరించు విధానమే మరణం. దేవుడు ప్రేమయై ఉన్నాడు. కాబట్టి, దేవుని రాజ్యపౌరులు ప్రేమ మరియు ఇతరమైన మంచి మార్గాలలో ఒకరితో ఒకరు వ్యవహరిస్తారు (1 యోహాను 4:7).

ఇదే జీవము, జోవే (యోహాను 17:3). ఒక సమాజంలోని ప్రజలు ద్వేషము మరియు ఇతరమైన చెడు మార్గాల్లో ఒకరితో ఒకరు వ్యవహరించటం మరణం (1 యోహాను 3:15). దేవుడు మరణానికి దారితీసే పాపాన్ని సహించడు. కాబట్టి, దేవునికీ ఆయన బిడ్డలకీ మధ్య సమాధానం ఉండాలంటే ముందుగా పాపులు క్షమింపబడాలి.

పాపులు దేవుని విషయంలో సజీవులు కావటానికి యేసు యేర్పాట్లు చేసాడు (ఎఫెసీ. 2:5). దేవుని రాజ్య సువార్త విని, నమ్మిన వారు తప్పక మారుమనస్సు పొందాలి. అంటే యేసు రక్తం వారి కోసం పనిచేయ ప్రారంభింపక ముందే క్రొత్త నిబంధనను వారు విధిగా అంగీకరించాలి. బాప్తిస్మమందు నీళ్ల లోపల దేవుడు చేసే కార్యమందుగల విశ్వాసంవల్లను, మారుమనస్సు పొందినందు వల్లను, బాప్తిస్మమందు పాపికి నూతన జన్మ సంభవిస్తుంది (కొలొస్స. 2:11-14). అపవాది చేత ప్రభావితం చేయబడినట్టి లోక సమాజంలోని పాపుల్ని ఈ నూతన జన్మ క్రీస్తునందున్న దేవునిరాజ్యంలోకి బదిలీ చేస్తుంది (కొలొస్స. 1:13). సువార్త ప్రకటన గురి ఇదే. క్రైస్తవుని నూతన జీవన విధానంలో ఇది ముగింపు కాదు, కాని దేవుని కుటుంబంలోకి మనం పునఃస్సాంఘీకీకరణం చెందటం లేదా పరిశుద్ధపరచబడటం అనే దాని ఆరంభం మాత్రమే. క్రైస్తవులమైన మనం దేవుని రాజ్యములోకి ప్రవేశించాం. అయితే మనం సంఘంలో ఆత్మీయంగా ఎదగాలని దేవునితో మనం సంపూర్ణంగా సమాధాన పరచబడ టానికి యేసు పథకం మనల్ని ఆదేశిస్తుంది. (2 పేతురు 1:11; హెబ్రీ 12:14).

రాజుగా యేసు నిర్వహించే పనిలో మరో భాగానికి పై సంగతి మనల్ని నడిపించింది. దేవుని పరిపాలన లేక రాజ్యాన్ని స్థాపించడమే ఆ భాగం. భూమిపై దేవుని కుటుంబముగా పనిచేసే వ్యవస్థాపరమైన ఒక సమూహం లో దేవుని చిత్తం నెరవేర్చబడటానికి యేసు యేర్పాట్లు గావించాడు (ఎఫెసీ. 2:19-22). బయటకి పిలువబడిన ఈ సమూహం లేక క్రీస్తునందున్న దేవుని సంఘం ఇప్పుడు సంఘానికి శిరస్సైన యేసుక్రీస్తులో పెరగటం ద్వారా దేవుని నిత్య రాజ్యంలోనికి సాంఘీకీకరణం చెందుతున్నారు . దేవుని రాజ్యంలో క్రైస్తవులు దేవుని కుమారుల అంతస్తు కలిగి జీవించటానికి యేసు మాదిరి కనుబరిచాడు. వాక్యము ద్వారా ఈ సత్యాన్ని పరిశుద్ధాత్ముడు మనకు బయలు పరిచాడు. ఈ సత్యంతో గుర్తింపు పొందడం, మరియు విలీనీకరణం చెందడం దేవుని కుమారునిగా చేయబడే ప్రక్రియయై ఉంది (యాకోబు 1:21; యోహాను 6:63).

ఒక విధమైన సాంఘీకీకరణం మానవ వ్యక్తిత్వ వికాసంలో ఒక భాగం దేవుని రాజ్యం శాశ్వతమైనది మరియు ఆత్మ సంబంధమైనది. ఆ రాజ్యంలో కుమారులుగా సాంఘీకీకరణం చెందటానికి దేవుడు మానవులందర్నీ సృష్టించాడు. మానవ ప్రమేయమైన దేవుని రాజ్యంలో మానవుని విశ్వాసం మరియు స్వేచ్ఛ అనే వాస్తవ పరిస్థితులు ఒక భాగం. అందుచేత యేసు ఇప్పుడు “క్రీస్తునందు” మన యొక్క సాంఘీకీకరణాన్ని ప్రారంభింపవలసిన అవసరం యేర్పడినది. కృపలు లేక మనంతట మనం సంపాదించ కుండా పొందిన ఉపకారాలు, ఆధ్యాత్మిక అభ్యాసాలు అనేకం “క్రీస్తు నందు”ఉన్నాయి. పరిశుద్ధపరచబడు విధానం లేక సమాజ శాస్త్రజ్ఞులు చెప్పే సాంఘీకీకరణం వీటి వల్ల సాధ్యమౌతుంది.

సాంఘీకీకరణం లేకుండా మానవులు సంపూర్ణ వ్యక్తులు కాలేరు. కాబట్టి “పిలువ బడిన సముదాయం” లోనికి మనం రప్పింపబడాలి. సంఘమే పిలువబడిన సము దాయం. వ్యక్తికీ సమాజానికి మధ్య సంపూర్ణ సమన్వయాన్ని సాధించే ప్రక్రియే సాంఘీ కీకరణం. మానవులు అసంపూర్ణులు అనే వాస్తవాన్ని బట్టి సంఘం కోసం ఒక సంపూర్ణవ్యక్తి మాదిరి కావలసి వచ్చింది. యేసుక్రీస్తే పరిపూర్ణుడు మరియు సంపూర్ణుడు. ఆయనే మనకు అద్దం, అభిమాని, ప్రమాణం లేక జీవ నియమము. దేవుని రాజ్యము అనే మన క్రొత్త సంస్కృతికి మనం అనుసంధానం చెందుతుండగా యేసు యొక్క ఆలోచనా ధోరణి, చేతనం, మరియు వ్యక్తిత్వం అనేవి సంఘ సభ్యులందరిచే విలీనం చేయబడ తాయి. మానవుడు దేవునితో సబమాధానపడు ప్రణాళికలో యేసుక్రీస్తు రాజుగా, యాజకుడుగా, పైన నిర్వర్తించిన వాటినన్నిటిని, అపొస్తలుడైన పౌలు క్రింది లేఖనములో సమకూర్చాడు.

> *అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసు నందున్నారు... దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు పరిశుద్ధతమ విమోచనము నాయెను. 1 కొరింథీ. 1:30,31.*

మన నిమిత్తం దేవుని శాశ్వత లక్ష్యం ఇదేనా? లేక ఇంకేదైనా ఉందా? “ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైన యెడల మనుష్య లందరి కంటే దౌర్భాగ్యులమైయుందుము” అని పౌలు చెప్పాడు (1 కొరింథీ. 15:19). విమోచన అనుదాని కంటే మించిన సంగతులు ఎన్నో ఉన్నాయి. అవి మనకు ప్రేరేపణ యిచ్చే శక్తిగా పనిచేసి, మన వ్యక్తిత్వాన్ని, శీలాన్ని మార్చుకోటానికి దోహదం చేస్తాయి. అంతేకాదు దేవుని సువార్త ప్రకటన పథకంలో యిప్పుడు మనం పని చేయకలుగునట్లు కూడా చేస్తాయి. క్రీస్తు సువార్త ప్రకటన కార్యక్రమంలో మన పాత్ర మన శీలాన్ని మార్చుకోవటంలో నిజంగా ప్రముఖ పాత్ర వహిస్తుంది. సువార్త ప్రకటన సువార్తికునిలో ప్రేమను వృద్ధి చేస్తుంది. విమోచనకు మించి “ఇంకేముందో” ఈ పాఠ్య క్రమం ఆరవ భాగం అనగా చివరి భాగంలో మనం అన్వేషించుదాం. విశ్వాసులైన క్రైస్తవుల్ని దేవునితో సమాధానపర్చడంలో యేసు చేయవలసిన చివరి కార్యాన్ని గూర్చి మనం చదువుకుందాం. “బైబిలు బోధించే యుగాంత శాస్త్రము” అని ఆ భాగం పిలువబడుతుంది.

దేవుని రాజ్యముపై ఒక దైవిక రాజును దేవుడు నియమించినందున మనం పైన చెప్పుకొనిన ఆత్మీయ సంగతులన్నీ సంభవించాయి. మన రాజైన యేసుక్రీస్తు మన కోసం రాజుగా, ప్రధాన యాజకునిగా మరియు మన పాపాల నిమిత్తం సంపూర్ణ బలిగా పరిచర్య చేస్తున్నాడు. ఐదవ భాగంలో మనం చదువుకోబోయే కొన్ని అంశాలివే. వీటి యందు అలాగే ఇతరమైన ఆత్మీయ

ఆశీర్వాదములందు మనకున్న విశ్వాశాన్ని బట్టి "క్రీస్తునందు" అని గుర్తింపబడిన ఒక క్రొత్త పరిధి, ప్రతి క్రైస్తవుడి కోసం ఒక ఆత్మీయ వాస్తవం ఎలా అవుతుందో మనం చూడగలం. అలాగే క్రొత్త జన్మ మరియు నీతిమంతులుగా తీర్పు విధానం అనేవి దేవునితో మానవునికి సమాధానాన్ని సాధించి దానిని ఎట్లు కొనసాగించునో మనం చూడగలం. "క్రీస్తునందు" దేవుని కుటుంబం నిమిత్తమై కుమారుల్ని సంపాదించడం కోసం సాతానుకు వ్యతిరేకంగా యేసు క్రీస్తు నిర్వహించు ఆయన ప్రణాళికల్ని మన పాఠాలు బయలుపరుస్తాయి.

మనం ఈ ఉపోద్ఘాతంలో ప్రస్తావించుకొన్న నాలుగు లక్ష్యాల్ని సాధించే యేసు పథకంలో పరిశుద్ధాత్ముని పాత్ర ఎలా వుందో మనం చూడవచ్చు. క్రీస్తు సంఘంస్థాపించ బడి, రాజైన క్రీస్తు కోసం పరిశుద్ధాత్మునిచే నడిపించబడిన అపొస్తలులు మరియు ఇతరుల నడిపింపులో క్రీస్తు శరీరంగా పని చేసింది. అపొస్తలులచే నడిపించబడిన ఈ సంఘం పెద్దల పైవిచారణచే నడిపించబడిన సంఘమెలా అయ్యిందో మనము చూడగలం. దేవుని నిత్య రాజ్యానికి సంబంధంగా క్రొత్త నిబంధన సంఘాన్ని గూర్చి మనం చదువుకొనే సందర్భంలో పరిశుద్ధపరచబడు విధానం అనే భావన చర్చింపబడు తుంది. దేవుని వాక్యాన్ని మనం చదువుకుంటూ ఉండగా దేవుని ప్రజల పని మరియు ఆరాధన అనేవి పరిశీలింపబడతాయి. మానవ ప్రమేయమైన దేవుని రాజ్యాన్ని గూర్చి చర్చించిన ముందరి పాఠాల్లో బయలుపరచబడిన సంగతులన్నింటి తోనూ ఈ పాఠాలు కొనసాగింపు కలిగే వుంటాయి. ఈ ఉపోద్ఘాతంలో చాలా క్రొత్త మాటలు ఉపయోగింప బడ్డాయి.

అవి సమాజ శాస్త్ర రంగంలో సాంకేతిక పదాలు. నేడు మన సమాజంలో ఈ పదాలు సామాన్య భాష కాబోతున్నాయి. సమాజ శాస్త్రంలోని ఈ పదాలతో బైబిలు పదాలను సరిపోల్చటం ద్వారా మన బైబిలు పఠనాల్లో కొందరు త్వరితంగాను, సులభం గాను భావాల్ని గ్రహించుకోగలుగుతారు. ఉదాహరణకు, పరిశుద్ధత అనేది బైబిలు పదం. దాని భావం ఆత్మీయ పెరుగుదల. మన శీలానికి, వ్యక్తిత్వానికి సంబంధించిన ఈ పెరుగుదల లోకములోని సమాజము నుండి వేరైపోయి దేవుని రాజ్యములోనికి పెరగటమవుతుంది. మన ప్రస్తుత సమాజము సాంఘీకీకరణము అను భావాన్ని వ్యక్తపరచటం కద్దు ఇదే భావాన్ని వ్యక్తం చేయటానికి సమాజశాస్త్ర పదాలతో బైబిలు పదాలను మనం మార్పు చేయనవసరం లేదు. కాని, ఒక వేళ బైబిలులోని ఆ మాటలు సామాన్య వాడుకలో లేని పక్షంలో వాటి అర్థాన్ని మనం విశదీ కరించుకోవచ్చు. ఈ క్రింది పద సంచయములో ఈ ఉపోద్ఘాతంలో కనుగొనబడే సాంకేతిక పదాలున్నాయి.

# పదసంచయము

## (Glossary)

1. **సమాజం (a society):** ఒక ప్రత్యేక భూభాగం లో నివసిస్తూ, తరతరాలుగా ఒకేలా జీవిస్తూ అంతో ఇంతో ఇతర సమాజాలకి స్వతంత్రంగా ఉండే ప్రజాహిత సంస్థ లేదా ఇతరమైన జీవన విధానాలు.

2. సంస్కృతి: ఒక సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని తెలియజేస్తుంది.

3. **సాంఘీకీకరణం:**
   - ఎ. ఒక వ్యక్తినీ అతని లేక ఆమె యొక్క సంస్కృతిని గానీ,ఉప సంస్కృతిని గానీ కలిపే విధానం.
   - బి. ఒక సమాజంలోని విలువల్ని, నీతుల్ని, ప్రాచీన సాంప్రదాయాల్ని వ్యక్తులు తమలో జీర్ణింపచేసుకొని వాటినే తమలో ఒక భాగంగా చేసుకొనే ప్రక్రియ.
   - సి. సమాజపు లేదా ఉపసాంస్కృతిక విలువల్ని ఒకవ్యక్తి వ్యాఖ్యానించటం. ఆలాగే దిద్దుబాటు చేయగలిగినా ఈ విలువలకి అనుగుణంగా వ్యక్తిత్వం వికాసం చెందే విధానం.

4. **పునఃస్సాంఘీకీకరణం:** కొన్ని విషయాలలో ఒక వ్యక్తి జీవితాన్ని మరియు వ్యక్తిత్వాన్ని పునఃర్నిర్మించే ఉద్దేశ పూర్వక ప్రయత్నం.

5. **అంతస్థు:** సమాజంలో ఒకడు కలిగివున్న స్థానం. అది ఆరోపింప బడవచ్చు లేదా ఆర్జింపబడవచ్చు.

6. **పాత్ర (role):** గౌరవప్రదమైన అంతస్థుగల వ్యక్తి నుండి ఎదురు చూచే ప్రవర్తన.

7. **గుర్తింపు (identification):** మరొకరి పాత్రలో అతడుగాని ఆమెగాని తన్నుతాను ఊహించుకొని ఆ వ్యక్తి యొక్క లక్షణాల్ని స్వీకరించే ప్రక్రియ.

8. **విలీనీకరణం (internalization):** సమాజ వైఖరుల్ని, నమ్మకాల్ని స్వీకరించి ఒకని సొంతం చేసుకోవటం.

9. **అనుసరణీయులు లేక అభిమానులు (significant others):** మన యొక్క ఆలోచనల మీద, ఉద్వేగాలపైన మరియు చర్యల మీద ప్రముఖమైన ప్రభావాన్ని కలిగివున్న వానిని వివరిస్తుంది.

10. **సాంస్కృతిక విఘాతం (cultural diffusion):** ఓ సంస్కృతి నుండి మరో సంస్కృతికి సాంస్కృతిక లక్షణాలు తరలించబడే ప్రక్రియ.